# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

తొలి సమయం కొత్తగూడ 25 జూన్ 2026



గుండాల మండలంలోని ముత్తాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్న మహాదేవనిగూడెం గ్రామానికి చెందిన మోకాళ్ల సురేందర్ (30) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషాదకర ఘటనతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సురేందర్ అకాల మరణంతో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉండే సురేందర్ మృతి వార్త తెలిసిన వెంటనే గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. పలువురు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సురేందర్ మృతితో మహాదేవనిగూడెం, ముత్తాపూర్ గ్రామాల్లో విషాద వాతావరణం నెలకొంది.

# నూతన ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ మండల నాయకులు









తొలి సమయం శ్రీరంగాపూర్ జూన్ 25

శ్రీరంగాపూర్ మండలంలోని ఎస్ఐఆర్ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన (–2026) కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని బిఎల్ఎల()తో కలిసి కాంగ్రెస్ బిఎల్ఎ టు (–2)మరియు కాంగ్రెస్ కార్యకర్తల చేత ఓటు నమోదు పత్రాన్ని ప్రజలకు అందించడం జరిగింది .అర్హులైన ప్రతి ఒక్క ఓటరు తమ వివరాలు స్థానికంగా ఉన్న కు అందించి ఓటు హక్కును పొందగలరని స్థానిక నాయకులు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు విష్ణు ముదిరాజ్, రామచంద్రయ్య యాదవ్, రామరాజు, సంపత్, సమీర్, జానకి రాముడు అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# పోస్టల్ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: తుడుం దెబ్బ డిమాండ్

తొలి సమయం కొత్తగూడ 25 జూన్ 2026కొత్తగూడ, జూన్ 25:



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని పోస్టాఫీస్‌లో జరిగిన ఆర్థిక అక్రమాలపై సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బూరుగుంపు ప్రాంతానికి చెందిన మల్లెల సందీప్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయనకు భార్యతో పాటు ఐదు నెలల చిన్నారి ఉన్నారు. చిన్నారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దాతలు సుమారు రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆ మొత్తాన్ని చిన్నారి పేరుతో కొత్తగూడ పోస్టాఫీస్ బ్రాంచ్‌లో డిపాజిట్ చేసినట్లు తెలిపారు. అయితే, ఆ అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్న అప్పటి బ్రాంచ్ మేనేజర్ రమేష్, బాధితురాలు రచన ఖాతా నుంచి అక్రమంగా నగదు డ్రా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనను తుడుం దెబ్బ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత పోస్టల్ అధికారిని వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బాధితురాలు కోల్పోయిన మొత్తాన్ని తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోస్టల్ శాఖ ఉన్నతాధికారులను కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా విధులు నిర్వహించాలని, అక్రమాలకు పాల్పడితే కఠిన పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనలో నిందితులపై తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# క్షేత్రస్థాయిలో సమస్యల గుర్తింపు.. వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం

తొలి సమయం మహబూబాబాద్ 25 జూన్ 2026

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామ స్థాయి నుంచి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమర్థవంతమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని జిల్లా ప్రత్యేక అధికారి, జెన్కో సీఎండీ డా. ఎస్. హరీష్ (ఐఏఎస్) తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌తో కలిసి వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన 10 థీమ్‌ల ఆధారంగా నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని పేర్కొన్నారు. జిల్లాలో భూసార పరీక్షల ఆధారంగా రైతులను పంటల వైవిధ్యీకరణ వైపు ప్రోత్సహించాలని, పామాయిల్, పసుపు, కూరగాయలు, సేంద్రీయ వ్యవసాయం వంటి అధిక లాభదాయక పంటల సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని అధికారులకు



ఆదేశించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొంటూ, బ్లాక్‌స్పాట్‌ల గుర్తింపు, సమాచారం అందించే వారికి నగదు ప్రోత్సాహకాల ద్వారా అక్రమాల నియంత్రణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించాలన్నారు. అలాగే టాస్క్ ఆధ్వర్యంలో యువతకు ఐటీ, డిజిటల్ మార్కెటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర రంగాల్లో శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, పచ్చదనం పెంపు, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు, బాల్య వివాహాల నిర్మూలన చర్యలు, వ్యవసాయ రంగ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. గంగారం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్‌గా ఎంపికై పలు సూచికల్లో గణనీయ పురోగతి సాధించిందని తెలిపారు. పోక్సో కేసుల నియంత్రణ, డెంగ్యూ-మలేరియా నివారణ, ప్రైవేట్ పాఠశాల వాహనాల తనిఖీలు, డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు వంటి కార్యక్రమాలు కూడా చేపట్టినట్లు చెప్పారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పురుషోత్తం, డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్రతో పాటు వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కంచే చేను మేసిన చందంగా... కొత్తగూడ పోస్టాఫీస్‌లో భారీ మోసం!

**వితంతువు చిన్నారి భవిష్యత్తు కోసం దాతలు ఇచ్చిన రూ.2 లక్షలు మాయం**

**మాజీ బ్రాంచ్ మేనేజర్‌పై తీవ్ర ఆరోపణలు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్**



తొలి సమయం కొత్తగూడ 25 జూన్ 2026

ప్రజల కష్టార్జిత సొమ్ముకు భద్రత కల్పించాల్సిన ప్రభుత్వ పోస్టాఫీస్‌లోనే భారీ ఆర్థిక అక్రమం వెలుగుచూడడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ పోస్టాఫీస్‌లో ఓ వితంతువు మరియు ఆమె చిన్నారి భవిష్యత్తు కోసం దాతలు అందించిన రూ.2 లక్షల సొమ్ము ఖాతా నుంచి అక్రమంగా డ్రా అయిన ఘటన వెలుగులోకి రావడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. వివరాల్లోకి వెళితే, కొత్తగూడ మండలంలోని బూర్గుంపు గ్రామానికి చెందిన రచన భర్త కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబానికి ఆధారం కోల్పోయిన నేపథ్యంలో రచన, ఆమె చిన్నారి దయనీయ పరిస్థితిని గమనించిన దాతలు ముందుకు వచ్చి రూ.2 లక్షల నిధిని సేకరించి ఆమె పేరిట కొత్తగూడ పోస్టాఫీస్‌లోని సేవింగ్స్ ఖాతాలో జమ చేశారు. ఆ నిధి చిన్నారి విద్య, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో దాతలు సహాయం అందించారు. అయితే ఇటీవల అవసరాల నిమిత్తం ఖాతా వివరాలు పరిశీలించిన బాధితురాలికి ఊహించని షాక్ తగిలింది. ఖాతాలో ఉండాల్సిన మొత్తం కనిపించకపోవడంతో ఆమె పోస్టాఫీస్ అధికారులను సంప్రదించింది. అనంతరం జరిగిన విచారణలో ఆ డబ్బు గతంలోనే ఖాతా నుంచి డ్రా అయినట్లు తెలిసి బాధిత కుటుంబం దిగ్భ్రాంతికి గురైంది. ఈ వ్యవహారంలో అప్పటి బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసిన రమేష్ పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఖాతాదారుల అనుమతి లేకుండానే డబ్బు ఉపసంహరించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విషయం బయటపడిన తర్వాత మాజీ మేనేజర్ తన బంధువులు, మధ్యవర్తుల ద్వారా రాజీ ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. దాతలు ఎంతో నమ్మకంతో అందించిన సొమ్ము కూడా భద్రంగా లేకపోవడం ఆందోళనకరమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల డబ్బుకు రక్షణ కల్పిం చాల్సిన పోస్టాఫీస్‌లోనే ఇలాంటి ఘటన జరగడం అత్యంత బాధాకరమని పేర్కొంటున్నారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు పోయిన మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, దాతలు కోరుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అనాథ చిన్నారి భవిష్యత్తు కోసం దాతలు ఇచ్చిన సాయం కూడా భద్రంగా లేకపోతే సాధారణ ప్రజల పొదుపుల పరిస్థితి ఏమిటి? అనే ప్రశ్న ప్రస్తుతం కొత్తగూడ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

**బీదవారి సొమ్ముకు భద్రత ఎక్కడ..?**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసిన





రూ.2 లక్షల సొమ్ము మాయమైనట్లు బాధితురాలు రచన ఆరోపించింది. తన భర్త మృతి అనంతరం దాతలు అందించిన నిధిని పోస్టాఫీస్ ఖాతాలో జమ చేయగా, ఇటీవల ఖాతా పరిశీలించగా డబ్బు కనిపించలేదని ఆమె వాపోయింది. అప్పటి బ్రాంచ్ మేనేజర్ అక్రమంగా నగదు డ్రా చేసినట్లు ఆరోపిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరింది. ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**అత్యాశ అధికారి కొంపకే ఎసరు..!**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ పోస్టాఫీస్‌లో ఓ పేద వితంతువు తన చిన్నారి భవిష్యత్తు కోసం దాతల సహకారంతో జమ చేసిన నిధుల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. బాధితురాలి పేరుతో ఉన్న ఖాతా నుంచి ఆమె అనుమతి





| | | | |
|---|---|---|---|
| A/c. ID | 010057778470 | CCY/SOL ID | INR/50613501 |
| A/c. Name | ERPA RACHANA | | |
| General Ledger Subhead Code | 30001 | Balance | 2,347.00 Cr |
| Opening Balance | 0.00 Cr | Closing Balance | 2,347.00 Cr |
| Float Balance | 0.00 Cr | Funds in Clearing | 0.00 Cr |
| Available Amt. | 2,347.00 Cr | Effective Available Amt. | 2,347.00 Cr |
| Customer Status | ACTVE ACTIVE | A/c. Opening Date | 12-09-2025 |
| A/c. Status | A Active | A/c. Status Date | 12-09-2025 |
| Purge Date | 11-09-2025 | | |
| Address | H.NO. 2-28 BATHULAPALLY KOTHAGUDA | | |
| City | WARAN WARANGAL | State | TELEN TELENGANA |
| Country | IN INDIA | Postal Code | 506135 |
| Phone Type | | | |

పేరుతో డబ్బు మళ్లించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారి అత్యాశకు పోయి తానే ఇబ్బందుల్లో పడినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారి బేరసారాలు....**

ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత సంబంధిత అధికారి మధ్యవర్తుల ద్వారా రాజీ ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. బాధితులతో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించేందుకు యత్నించినా ఫలితం దక్కుతుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది. ఒకవేళ విషయం పోలీసుల దృష్టికి వెళితే చట్టపరమైన చర్యలు తప్పవని, ఆరోపణలు రుజువైతే బాధ్యులు జైలుశిక్షను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడవచ్చని స్థానికంగా చర్చ జరుగుతోంది.

**అక్రమాలకు పాల్పడిన అధికారిని శిక్షించి గిరిజన బాధితురాలికి న్యాయం చేయాలి : తుడుం దెబ్బ**

కొత్తగూడ పోస్టాఫీస్‌లో వెలుగుచూసిన ఆర్థిక అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. గిరిజన వితంతువు, ఆమె చిన్నారి భవిష్యత్తు కోసం దాతలు అందించిన సొమ్ము మాయమవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా వెంటనే చర్యలు చేపట్టి, అక్రమాలకు పాల్పడిన అధికారిని చట్టపరంగా శిక్షించాలని వారు కోరారు.

# శ్రీరంగాపూర్‌లో ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియ ప్రారంభం



తొలి సమయం శ్రీరంగాపూర్ జూన్ 25

శ్రీ రంగాపూర్ లో ఎస్ఐఆర్ () నమోదు ప్రక్రియ ప్రారంభం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( – 2026) కార్యక్రమం శ్రీ రంగపూర్ మండల కేంద్రం మరియు గ్రామాల్లో ఈరోజు ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీ రంగాపురం మండల కేంద్రానికి నియమించిన కైసర్. చేత ఓటరు నమోదు పత్రం అందుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, నారాయణపేట జిల్లా ప్రక్రియ పరిశీలకులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటర్ల వివరాలు నమోదు పారదర్శకంగా, కచ్చితత్వంతో జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్క ఓటరు తమ వివరాలను స్థానిక బిఎల్ఎ ()లకుఖచ్చితంగా అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఓటరు జాబితాకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజలందరూ అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వారితో పాటు మండల కాంగ్రెస్ రైతు కమిటీ అధ్యక్షులు రాముడు,ప్రజలు పాల్గొన్నారు.